క్లుప్తంగా

పెద్దారెడ్డిని గెలిపించండి



ఓటు అడుగుతున్న హర్షవర్ధన్‌రెడ్డి

తాడిపత్రిరూరల్/యాడికి: తడిపత్రి పట్టణంలోని 14వ వార్డులో శుక్రవారం వైఎస్సార్‌సీపీ నాయకుడు హర్షవర్ధన్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీకి ఓటు వేసి ఎమ్మెల్యే పెద్దారెడ్డిని గెలిపించాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు అమలు కావాలంటే ఎన్నికల్లో ఎమ్మెల్యే పెద్దారెడ్డికి ఓటు వేయాలన్నారు. టీడీపీ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. అలాగే ఆయన యాడికి మండలంలోని నిట్టూరు గ్రామంలో పర్యటించారు. రాష్ట్రంలోని అన్ని వర్గాలకు మేలు చేకూరాలంటే వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్య మంత్రి కావాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ సభ్యుడు వెంకటరామిరెడ్డి, నాయకులు బాలా రమేష్ బాబు, భోగాతి బ్రహ్మానందరెడ్డి, రామాంజుల రెడ్డి, చలపతి రెడ్డి, జయక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ, జనసేన నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



పార్టీలోకి చేరిన వారితో మున్సిపల్ చైర్మన్ నైరుతీరెడ్డి, ఆమె భర్త మంజునాథ్‌రెడ్డి

గుంతకల్లు రూరల్: మండలంలోని వైటీ చెరువు గ్రామం నుంచి టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు 30 కుటుంబాలు శుక్రవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. వైటీ చెరువు గ్రామానికి చెందిన దళిత చిరంజీవి, అంజి, మస్తాన్ ఆధ్వర్యంలో టీడీపీ, జనసేన నాయకులకు మున్సిపల్ చైర్మన్ నైరుతీరెడ్డి, ఆమె భర్త యువనాయకుడు మంజునాథ్‌రెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన వారిలో నాగేంద్ర, రామాంజనేయులు, పురుషోత్తం, ఓబులేసు, బాల,బ్రహ్మయ్య, సోమశంకర్, ఆంజనేయులు, నాగరాజు, ప్రవీణ్‌కుమార్, సంజీవ, బేన సింహాద్రి, రాము, సుధాకర్, రమేష్, నాగరాజు, నెట్టికల్లు, సత్తి, రాజు, చంద్ర, రామాంజనేయులు, రంగనాయకులు, నరేంద్ర తదితరులున్నారు.

23న వీరహనుమాన్ విజయ యాత్ర

గుంతకల్లుటౌన్: వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్‌ల ఆధ్వర్యంలో ఈ నెల 23 పట్టణంలో వీర హనుమాన్ విజయయాత్ర (బైక్‌ర్యాలీ) నిర్వహించనున్నట్లు భజరంగ్‌దళ్ రాష్ట్ర నాయకుడు సి.రవి, వీహెచ్‌పీ సేవా ప్రముఖ్ డాక్టర్ రామ్మూర్తి, నగర ప్రముఖ్ బండిమురళి తెలిపారు. శుక్రవారం స్థానిక వీహెచ్‌పీ ఆశ్రమంలో బైక్‌ర్యాలీకి సంబంధించిన పోస్టర్లను వారు విడుదల చేశారు. కార్యక్రమంలో నగర ఉత్సవ సమితి పెద్దలు ఇల్లూరు లక్ష్మీనారాయణ, వీహెచ్‌పీ నగర కార్యదర్శి వి.ప్రభాకర్, నాయకులు చరణ్ తదితరులు పాల్గొన్నారు.

అనాథ మృతదేహానికి అంత్యక్రియలు

గుంతకల్లు రూరల్: ఆ నలుగురు సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం అనాథ మృతదేహానికి అంత్య క్రియలు నిర్వహించారు. వివరాలు.. మండలంలోని కసాపురం గ్రామంలోని లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం సమీపంలో 65 సంవత్సరాల వృద్ధుడు గురువారం రాత్రి మృతి చెందాడు. పోలీసులు ఆ నలుగురు సేవా సమితి సభ్యులకు సమాచారం అందజేశారు. వెంటనే గ్రామానికి చేరుకున్న ఆ నలుగురు సేవా సమితి సభ్యులు వారి వాహనంలో మృతదేహాన్ని పాత గుంతకల్లు హిందూ శ్మశాన వాటికకు తరలించి, అక్కడ అంత్యక్రియలు నిర్వహించారు. ఆ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మంజుల వెంకటేష్, ఉపాధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

వైవీఆర్‌ను గెలిపించండి



ఓటు అభ్యర్థిస్తున్న మున్సిపల్ సీపీ భవాని, వీసీలు నైరుతి, మైమూన్, నిషితారెడ్డి

గుంతకల్లుటౌన్: నియోజకవర్గం అభివృద్ధి, ప్రజాసేవ కోసం పరితపిస్తున్న గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డిని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ భవాని, వీసీలు మైమూన్, నైరుతిరెడ్డి కోరారు. శుక్రవారం 21వ వార్డు ఇన్‌చార్జ్ సంపత్ ఆచారి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చిన్న కుమార్తె నిషితారెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గోపా జగదీష్‌లు రెండు బృందాలుగా ఏర్పడి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అసాంఘిక కార్యకలాపాలకు బ్రాండ్ అంబాసిడర్‌గా నిలిచిన టీడీపీ అభ్యర్థి జయరాంను చిత్తుచిత్తుగా ఓడించాలన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి వై.వెంకటరామిరెడ్డి, ఎంపీ అభ్యర్థి శంకర్‌నారాయణను ఆశీర్వదించాలని వారు అభ్యర్థించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మన్సూర్, పోలేపల్లి బద్రీ, గఫార్‌ఖాన్, నూర్, ప్రదీప్, గోపా వెంకటేష్, మాజీ కౌన్సిలర్ పాండు, ఖలీల్, నరహరి రమేష్, శ్రీధర్‌రెడ్డి, ఖలీఫా, రంజిత్, నాగేంద్ర పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే సంక్షేమం, అభివృద్ధి

గుత్తి రూరల్/గుంతకల్లు రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి అన్నారు. శుక్రవారం గుత్తి మండలంలోని ఊబిచెర్లలో ఎమ్మెల్యే ప్రచారం ప్రారంభించారు. ఇంటింటికీ వెళ్లి సీఎం జగన్ శ్రీకారం చుట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాల ద్వారా రూ.2.60 లక్షల కోట్లు మహిళల ఖాతాలో జమచేశారన్నారు. సంక్షేమ పథకాలు అమలు కావాలంటే మళ్లీ జగన్ సీఎం కావాల్సిన అవసరం ఉందన్నారు. టీడీపీ అభ్యర్థి జయరామ్‌కు ఓటేస్తే గ్రామాల్లో కక్షలు, కార్పణ్యాలు పెట్రేగిపోతాయన్నారు. 2019లో నన్ను 50వేల మెజారిటీతో గెలిపించారని, ఈసారి అంతకు మించి మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ చిదంబరి, నాయకులు రామరంగారెడ్డి, నారాయణస్వామి, శీనప్ప, రంగారెడ్డి, వైస్ ఎంపీపీ నాగేశ్వరమ్మ, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, మండల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, బళ్లారి రాజ్‌కుమార్‌రెడ్డి, క్రషర్ మధుసూదన్‌రెడ్డి, మల్లయ్యయాదవ్, ప్రవీణ్, గురుప్రసాద్‌యాదవ్, రంగారెడ్డి, కౌన్సిలర్లు వరద, ఫరూక్, రమణ, అరవింద్ పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక

గుత్తి మండలంలోని వన్నేదొడ్డి, ఊబిచెర్ల గ్రామాలకు చెందిన పలువురు టీడీపీ నాయకులు వైఎస్సార్‌సీపీలో చేరారు. శుక్రవారం బాచుపల్లి బాట సుంకులమ్మ



గుత్తిలో పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే వైవీఆర్

ఆలయం వద్ద, ఊబిచెర్లలో వేర్వేరుగా జరిగిన కార్యక్రమంలో టీడీపీ నాయకులు పలువురు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. వన్నేదొడ్డి సర్పంచ్ బేడల లక్ష్మి దేవి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు బేడల వెంకట్రాముడు ఆధ్వర్యంలో వన్నేదొడ్డి చెందిన దొడ్డి తిరుపతి, పెద్దన్న, రామ్మూర్తి, ఓబయ్య, మద్దిలేటి, సింగిల్‌విండో మాజీ డైరెక్టర్ నారాయణ, శ్రీనివాసులు, నాగార్జున, ధనుంజయ, సురేష్, పుల్లయ్య, రజనీకాంత్, రామాజి, నారాయణస్వామితో పాటుగా 20 కుటుంబాలకు చెందిన టీడీపీ నాయకులు వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.



గుంతకల్లులో పార్టీలోకి చేరిన వారితో ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి

ఊబిచెర్ల గ్రామంలో మాజీ సర్పంచ్ వెంకట్రాముడుతో పాటు మరో 10 మంది పార్టీలో చేరారు. వారు మాట్లాడుతూ సీఎం జగన్ సంక్షేమ పాలనకు ఆకర్షితులై పార్టీలో చేరామన్నారు కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు టెంకాయల నారాయణ, మాజీ సర్పంచ్ నారాయణస్వామి, తిమ్మప్ప, వెంకటేశ్వరరెడ్డి, బేడల రమేష్, రామరంగారెడ్డి, నారాయణ స్వామి, శీనప్ప, నాయకులు పాల్గొన్నారు.

- గుంతకల్లు మండలంలోని నల్లదాసరపల్లి గ్రామానికి చెందిన 100 కుటుంబాలు చంద్రబాబు తీసుకుంటున్న నిర్ణయాలు నచ్చక ఆ పార్టీకి గుడ్‌బై చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి సమక్షంలో వారు వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు వాల్మీకి గోపాల్, రాజశేఖర్‌రెడ్డి, కదిరప్ప, ఆనంద్, వెంటకరాముడు, లోకనాథ్, వేణు యాదవ్, రాజు, వన్నూరు, రాము, సుదన్ మోహన్ రెడ్డి, ఎల్లారెడ్డి, దొడ్డే రామాంజనేయులు, నవీన్‌కుమార్, సూరి, విజయ్, హరికుమార్, రవి, సింహాద్రి, మహేష్, ఆంజనేయులు, నారాయణస్వామి, కృష్ణ, గురునాథ్, రామాంజనేయులు, కృష్ణ, రామలింగారెడ్డి, రమేష్, సుధాకర్, మల్లికార్జున తదితరులు ఉన్నారు. వీరశైవ కార్పొరేషన్ డైరెక్టర్ యుగంధర్‌రెడ్డి, నల్లదాసరపల్లి నాయకులు పాల్గొన్నారు.

సెబ్ పోలీసు స్టేషన్ తనిఖీ

గుత్తి: పట్టణంలోని సెబ్ పోలీసు స్టేషన్‌ను శుక్రవారం స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అసిస్టెంట్ కమిషనర్ సుధాకర్‌రెడ్డి తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తుండడంతో అందరూ అప్రమత్తం ఉండాలన్నారు. కార్యక్రమంలో సెబ్ సీఐ శివసాగర్, ఎస్ఐ సునీల్‌కుమార్ పాల్గొన్నారు. అలాగే సెబ్ పోలీసు స్టేషన్‌లో శుక్రవారం ఐదు ద్విచక్ర వాహనాల వేలం నిర్వహించగా రూ. 61,006 ఆదాయం వచ్చిందని ఏఈఎస్ శ్రీరామ్ తెలిపారు.

జగన్‌ను మళ్లీ సీఎం చేయడమే లక్ష్యం

గుత్తి: వైఎస్ జగన్‌ను మరోసారి సీఎం చేయడమే లక్ష్యమని వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ మైనార్టీ జిల్లా అధ్యక్షులు వైపీ బాబు అన్నారు. పట్టణంలో శుక్రవారం పలువురు పాస్టర్లతో కలసి ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మున్సిపాలిటీ పరిధిలోని కింగ్ ఆఫ్ గ్లోరీ చర్చి పాస్టర్ అహరోను కలవడంతో పాటు మరి కొంత మంది పాస్టర్లు, పెద్దలు, మేధావుల ఇళ్లకు వెళ్లారు. సీఎంకు అండగా నిలవాలని అభ్యర్థించారు. మరోసారి సీఎంగా జగన్‌ను ఆదరించాలని, గుంతకల్లు ఎమ్మెల్యేగా వై.వెంకటరామిరెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆయన మాట్లాడుతూ క్రిస్టియన్ సమాజమంతా జగన్ వెంటే ఉన్నారన్నారు. కార్యక్రమంలో సీఎస్ఐ టౌన్ చర్చి పాస్టర్ జె.సాల్మన్, పాస్టర్లు వాసు అనిల్ కాంత్, డేవిడ్ నాయక్, అబ్రహాం, జాకబ్, అబ్రహామయ్య, సాల్మన్, వైఎస్ బాబు కిరణ్ దీప్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

విజయం ఖాయం.. మెజార్టీయే లక్ష్యం





ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు, బొప్పేపల్లిలో సాంబ, వీరాకు స్వాగతం పలుకుతున్న నాయకులు

- గ్రామాల్లో వీరాంజనేయులుకు నీరాజనం

యల్లనూరు: మా విజయం ఖాయమని , మెజార్టీ సాధించడమే లక్ష్యంగా ముందుకు పోతున్నామని వైఎస్సార్‌సీపీ శింగనమల నియోజకవర్గ అభ్యర్థి ఎం.వీరాంజనేయులు ధీమ వ్యక్తం చేశారు. పల్లెల్లో వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అభిమానులు, నాయకులు, కార్యకర్తలు ప్రజలు చూపిస్తున్న ఆదరణ చూస్తుంటే వైఎస్సార్‌సీపీ విజయాన్ని ఎవరూ ఆపలేరన్నారు. కోడిమూర్తి, చిలమకూరు, అచ్యుతాపురం, వాసాపురం, బొప్పేపల్లి గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు, ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి పర్యటించారు. ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. టిప్పరు డ్రైవరు వీరాంజనేయులును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైఎస్సార్‌సీపీకి సామాన్యులే ప్రధాన ప్రచారకులన్నారు. దినకూలీలు, గృహిణులు, పింఛన్ లబ్ధిదారులు పార్టీ పరంగా అండగా ఉన్నారన్నారు. మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలను 90శాతం పైగా అమలు చేయడంతో నిరుపేద, మధ్య తరగతి ప్రజల్లో సీఎం జగన్‌పై నమ్మకం పెరిగిందన్నారు. పింఛన్ల పంపిణీలో వలంటీర్ల తొలగింపులో టీడీపీ తెరవెనుక ఉందన్న నిజాన్ని పింఛనుదారులు గ్రహించారని, ఎన్నికల్లో చంద్రబాబుకు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు 2024లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని స్వాగతించి జగనన్నను మరోసారి సీఎం చేసుకునే బాధ్యత మనందరిదిపై ఉందని ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి అన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు ఈశ్వరరెడ్డి, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు పురుషోత్తం నాయుడు, జెడ్పీటీసీ భోగతి ప్రతాప్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ వెంకటేష్‌నాయుడు, సచివాలయాల మండల కన్వీనర్ ప్రభాకర్‌రెడ్డి, తిరుమలాపురం, చిలమకూరు సర్పంచులు అజ్జుగుట్టు రామాంజులరెడ్డి, పెద్ద నాగరాజు, ఎంపీటీసీలు తిమోతి, ఆదినారాయణరెడ్డి, యల్లప్పనాయుడు, సొసైటీ అధ్యక్షుడు కిరణ్, నాయకులు బొప్పేపల్లి రామాంజులరెడ్డి, దంతలపల్లి పెద్దిరెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, శివనాగిరెడ్డి, చిలమకూరు జనార్ధన్, భాస్కర్, గడ్డంవారిపల్లి రామకృష్ణారెడ్డి, రామాంజనేయరెడ్డి, కల్లూరు ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థి పల్లెనిద్ర

వాసాపురం గ్రామంలో వైఎస్సార్‌సీపీ శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు పల్లె నిద్ర కార్యక్రమం చేపట్టారు. గ్రామంలోని ప్రస్తుత పరిస్థితులపై అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు కావాలన్నా, అభివృద్ధి జరగాలన్నా....మళ్లీ జగనన్నను సీఎం చేసుకోవాలని కాలనీవాసులకు సూచించారు .

నేడు' మన ఊరికి మన వీరా'

పుట్లూరు: మండలంలోని మడ్డిపల్లి, నారాయణరెడ్డి పల్లి, సూరేపల్లి, గొల్లపల్లి, అరకటివేముల, కొండాపురం గ్రామాల్లో శనివారం 'మన ఊరికి మన వీరా' ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నాగేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజనేయులు పాల్గొంటారన్నారు. ప్రచారం అనంతరం అరకటివేములలో పల్లెనిద్ర చేస్తారన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని ఆయన కోరారు.



వాసాపురంలో పల్లె నిద్రలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు

పేదల సంక్షేమం జగనన్నతోనే సాధ్యం





వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి. (ఇన్‌సెట్‌లో) గన్నెవారిపల్లి కాలనీలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రి టౌన్: పేదల సంక్షేమం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. మండలంలోని గన్నెవారిపల్లి కాలనీలో శుక్రవారం ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. పేదలకు సంక్షేమ పథకాలు అందాలంటే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే మళ్లీ రావాలన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా ఉంటే పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. చంద్రబాబు మరోసారి బూటకపు హామీలతో వస్తున్నాడని, ఆయన మాటలు నమ్మొద్దన్నారు. టీడీపీ గెలిచే పరిస్థితి లేనందునే.. చంద్రబాబు సాధ్యం కాని హామీలు ఇస్తున్నాడన్నారు. ప్రజలు వైఎస్సార్‌సీపీ వైపే మొగ్గు చూపుతున్నారని, మరోసారి జగనన్న సీఎం కావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రమణమ్మ, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రాజు, మార్కెట్‌యార్డ్ వైస్ చైర్మన్ ఓబులరెడ్డి, ప్రదీప్‌రెడ్డి, మండల కన్వీనర్ పల్లె నాగేశ్వరెడ్డి, రామశేఖర్, ఎంపీటీసీ రవి, మధు, పుల్లారెడ్డి, పద్మనాబరెడ్డి, శ్రీరాములు, ప్రభాకర్‌రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, రాజారెడ్డి, కుళ్ళాయప్ప, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

30 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక

తాడిపత్రి మండలంలోని హుసేనాపురం గ్రామంలో 10 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నాయి. శుక్రవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి గ్రామానికి వెళ్లి వారికి పార్టీ కండువాలు వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానించారు. కాగా గ్రామస్తులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. గ్రామానికి చెందిన నాగరాజు, శ్రీరాములు, రమణయ్య, హర్షవర్ధన్, పుల్లయ్య తోపాటు మరో ఐదు కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రిలో చేసిన అభివృధి , వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో చింతల వెంకటరమణస్వామి ఆలయ ధర్మకర్త కందిగోపుల మురళీప్రసాద్, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రాజు, ఆలూరు రామేశ్వరెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఓబులరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ పల్లె నాగేశ్వరెడ్డి, రవికుమార్, ప్రదీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

గుంతకల్లుటౌన్: ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో స్థానిక ప్రభుత్వ, ఎస్ఎస్‌జీఎస్ జూనియర్ కళాశాలలకు చెందిన పేద విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. కార్పొరేట్‌కు దీటుగా అత్యధిక మార్కులు సాధించారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఫలితాల్లో ఎస్ఎస్‌జీఎస్ కళాశాలకు సంబంధించి సెకండియర్ విద్యార్థులు 244కు గానూ 132 మంది విద్యార్థులు పాసైనట్లు ప్రిన్సిపల్ బ్రహ్మానందరెడ్డి తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సంబంధించిన సెకండియర్ విద్యార్థులు 162 మందికి గానూ 93 మంది పాసైనట్లు ప్రిన్సిపల్ సాలాబాయి తెలిపారు.

పామిడి: పట్టణంలోని ఏపీ మోడల్‌స్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటారు. ఏపీ మోడల్‌స్కూల్ జూనియర్ ఇంటర్‌లో 53.25 శాతం, సీనియర్ ఇంటర్‌లో 73 శాతం ఉత్తీర్ణత సాధించారు. అలాగే స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సంబంధించి సీనియర్ ఇంటర్‌లో 31 శాతం, జూనియర్ ఇంటర్‌లో 54 శాతం ఫలితాలు సాధించారు

పుట్లూరు: ఇంటర్ ఫలితాల్లో ఆదర్శ పాఠశాల విద్యార్థులు 78 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ ఓబులరెడ్డి తెలిపారు. ఇందులో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు 73.53శాతం, రెండవ సంవత్సరం 78.95శాతం మంది ఉత్తీర్ణత సాధించారు.

బుక్కరాయసముద్రం:మండల కేంద్రంలోని కేజీబీవీలో ఇంటర్ చదువతున్న విద్యార్థులు ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపాల్ నాగవేణి తెలిపారు. కేజీబీవీ పాఠశాలలో ప్రీ స్కూల్ టీచర్ ట్రైనింగ్ కోర్సులో ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో 37 మంది విద్యార్థులకుగాను 27 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. సెకండ్ ఇయర్‌లో 25 మందికి గాను 25 మంది ఉత్తీర్ణత సాధించారు.

పెద్దపప్పూరు:మండలకేంద్రంలోని ప్రభుత్వజూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ ఎమ్‌వి సరసయ్య తెలిపారు.

యాడికి: ఇంటర్ ఫలితాల్లో మండలంలోని మోడల్ కాలేజీలో 60.66శాతం ఉత్తీర్ణులైనట్లు ప్రిన్సిపాల్ మారుతి తెలిపారు. మండలంలోని మోడల్ కాలేజీలో 33 మంది ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాయగా 20 మంది పాస్ అయ్యారన్నారు. కేజీబీవీలో ఆరుగురు విద్యార్థినిలు ప్రథమ సంవత్సరం పరీక్షలు రాయగా ఒక విద్యార్థిని పాస్ అయ్యిందని ప్రిన్సిపాల్ నిర్మల తెలిపారు. యాడికిలోని దివాకర్ రెడ్డి జూనియర్ కళాశాలలో 82శాతంతో సీనియర్ ఇంటర్ విద్యార్థులు, 78శాతంతో జూనియర్ ఇంటర్ విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు ప్రిన్సిపాల్ హరినాథరెడ్డి తెలిపారు.

గార్లదిన్నె: మండల కేంద్రంలోని ఏపీ మోడల్ స్కూల్ , కేజీబీవీ పాఠశాలలో ఇంటర్ విద్యార్థులు ప్రతిభ చాటారు. గార్లదిన్నె మోడల్ స్కూల్లో ఇంటర్ మొదటి సంవత్సరంలో 57 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 32 మంది ఉత్తీర్ణులయ్యారు. ఫలితాల్లో టాపర్లుగా నిలిచిన విద్యార్థులను ప్రిన్సిపాల్ సతీష్, ఉపాధ్యాయులు అభినందించారు. అలాగే గార్లదిన్నె కేజీబీవీ పాఠశాలలో మొదటి సంవత్సరం ప్రీస్కూల్ టీచర్ ట్రైనింగ్ కోర్సులో 30 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 25 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ రెండవ సంవత్సరంలో 11 మంది విద్యార్థులకు గాను 11 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రిన్సిపాల్ నాగసత్య, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.





గార్లదిన్నెలో ప్రతిభ కనబరిచిన కవల విద్యార్థులు రాజేష్, రమేష్

ఇంటర్ ఫలితాల్లో కవలల సత్తా

గార్లదిన్నె: మండలంలోని మర్తాడుకు చెందిన గోపాల్, లక్ష్మీనారాయణమ్మ దంపతులు వ్యవసాయం చేసుకొని జీవనం సాగిస్తున్నారు. వారి కవల పిల్లలు జూనియర్ ఇంటర్‌లో ప్రతిభ కనబరిచారు. రాజేష్ 541 మార్కులు, రమేష్ 535 మార్కులు సాధించారు. వారు అనంతపురంలోని శ్రీవివేకానంద కళాశాలలో ఎంపీసీ చదువుతున్నారు. విద్యార్థులను కళాశాల సిబ్బంది తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందించారు.

పెద్దవడుగూరు : మండలంలోని చిత్రచేడు గ్రామానికి చెందిన దేవరింటి రామాంజినేయులు, ప్రమీల కుమార్తె అర్చన ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో సత్తాచాటింది. సీవీ రామన్ జూనియర్ కళాశాలలో చదువుతూ 458 మార్కులు సాధించింది.

యల్లనూరు: మండలంలోని చిలమకూరు మోడల్ స్కూల్లో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ ఏడుగురు విద్యార్థులు పరీక్షలు రాయగా ముగ్గురు ఉత్తీర్ణులయ్యారు. అలాగే కస్తూర్బా విద్యాలయంలో సీఈసీలో 27మంది పరీక్షలు రాయగా ఇద్దరు మాత్రమే పాసయ్యారు. రెండో సంవత్సరంలో మోడల్ స్కూల్లో ఎంపీసీ ఐదుగురు పరీక్షలు రాయగా ఇద్దరు పాసయ్యారు. అలాగే కస్తూర్బా విద్యాలయంలో సీఈసీ ఐదుగురికి ఐదుగురూ పాసై వంద శాతం ఉత్తీర్ణత సాధించారని ఎంఈఓ చంద్రశేఖర్, పరమేశ్వరరెడ్డి తెలిపారు.

గుత్తి: పట్టణంలోని మోడల్ స్కూల్ లో ఫస్టియర్‌లో 88 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 45 మంది పాసయ్యారు. సెకెండియర్‌లో 94 మంది పరీక్షలు రాయగా 72 మంది పాసయ్యారు.76.59 శాతం ఉత్తీర్ణత సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ ఉషాతో పాటు ఉపాధ్యాయులు అభినందించారు. కస్తూర్బా బాలికల విద్యాలయం విద్యార్థులు ఇంటర్ నర్సింగ్ కోర్సు (ఎంపీహెచ్‌డబ్ల్యు–ఫిమేల్) ఫలితాల్లో ఫస్టియర్‌లో మొత్తం 36 మంది పరీక్షలు రాయగా 34 మంది ఉత్తీర్ణత సాధించారు. సెకెండియర్‌లో 37 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అంతా ఉత్తీర్ణత సాధించారు. అలాగే గుత్తిలోని మహాత్మా జూనియర్ కాలేజీ, శ్రీ సాయి జూనియర్ కాలేజీ విద్యార్థులు సత్తా చాటారు.

తాడిపత్రి అర్బన్: ఇంటర్ ఫలితాల్లో ప్రైవేటు విద్యార్థులు ప్రథమ స్థానాన్ని కై వసం చేసుకున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు కేవలం 50 శాతం మాత్రమే ఉత్తీర్ణత సాధించగా పట్టణంలో శ్రీసాయి సిద్దార్థ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రథమ స్థానంలో ఉత్తీర్ణులయ్యారు.

తాడిపత్రిటౌన్: ఇంటర్ ఫలితాల్లో మైనార్టీ కేజీబీవీ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు స్పెషల్ ఆఫీసర్ పద్మావతి తెలిపారు. సీనియర్ ఇంటర్‌లో 90 శాతం, జూనియర్ ఇంటర్‌లో 91 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆమె తెలిపారు. అలాగే మోడల్‌స్కూల్‌లో జూనియర్ ఇంటర్‌లో 66.5శాతం, సీనియర్ ఇంటర్‌లో 85.3శాతం విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు ప్రిన్సిపాల్ లావణ్య తెలిపారు.

తాడిపత్రి: జూనియర్, సీనియర్ ఇంటర్ ఫలితాల్లో తాడిపత్రి పట్టణంలోని పలు ప్రభుత్వ, ప్రయివేట్ కళాశాలలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచారు. అందులో భాగంగా పట్టణంలోని సర్ సీవీ రామన్ ఇంటర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపల్ మద్దిలేటి తెలిపారు. అలాగే పట్టణంలోని జేసీఎస్ఆర్ఎం జూనియర్ కళాశాల ఇంటర్ విద్యార్థులు ప్రతిభ కనబరచి మంచి మార్కులు సాధించినట్లు కళాశాల యాజమాన్యం తెలిపింది.

శింగనమల: శింగనమల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో 36 మంది విద్యార్థులు హాజరుకాగా 21 మంది ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ మహమ్మద్ షమీ తెలిపారు.

నార్పల: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీనియర్ ఇంటర్ విద్యార్థులు 60 శాతం, ప్రథమ సంవత్సరం విద్యార్థులు 51శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ బాలప్ప శుక్రవారం తెలిపారు.



మహమ్మద్(964) గుంతకల్లు



ప్రవీణ్ (951) పుట్లూరు



నాగమణి (470) జేకేఎస్



సుజన(460), గార్లదిన్నె



శ్రీదీపిక(453), గార్లదిన్నె



గౌతమి 956 గుత్తి



స్పందన(460) గుత్తి



సామీరాబాను 989



సాత్విక్, (989) తాడిపత్రి



హేమలత (985) తాడిపత్రి



కరిష్మా, (968) తాడిపత్రి



వాత్సల్య (968) తాడిపత్రి



సానియా, (433). తాడిపత్రి



రామ్‌చరణ్(460) గుంతకల్లు



పి.కీర్తన (445) శింగనమల

సంక్షిప్త వార్తలు

నేడు వేంకటేశ్వరస్వామి భూముల వేలం

యల్లనూరు: మండలంలోని వేములపల్లిలో వేంకటేశ్వరస్వామి ఆలయానికి సంబంధించిన 12 ఎకరాలను పంట సాగు కోసం వైఎస్సార్‌సీపీ నాయకుడు, సర్పంచు అశోక్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో వేలం వేయనున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఉదయం 11గంటలకు వేలం పాట ప్రారంభం అవుతుందన్నారు.

పరామర్శ

గార్లదిన్నె: మండలంలోని కల్లూరుకు చెందిన రైతు జమ్మన్నకు చెందిన చీనీ, మామిడి, మొక్క జొన్న పంటలు గురువారం అగ్ని మంటల్లో కాలిపోయిన సంఘటన విదితమే. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, అనంతపురం మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ నారాయణ రెడ్డి తోటను పరిశీలించి, బాధిత రైతును పరామర్శించారు. ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు చీమల శ్రీనివాసులు, ప్రసాద్, మోహన్‌రెడ్డి, వెంకటయ్య, గార్లదిన్నె ఉప సర్పంచు షేక్షావలి, ప్రకాష్ రెడ్డి, తిరుమల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై నిఘా

తాడిపత్రిటౌన్: నియోజకవర్గంలో 170 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాంభూపాల్‌రెడ్డి తెలిపారు. వాటిపై వెబ్‌కాస్టింగ్, మైక్రోఅబ్జర్వర్లతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఎన్నికల అధికారులు విలేకరుల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో దాదాపు 274 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఈనెల 18 నుంచి 20 వరకూ నామినేషన్లు స్వీకరిస్తామన్నారు. పోలింగ్ శాతం పెంచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ఈఆర్‌ఓ ఆంజనేయులు వున్నారు.

ఎమ్మెల్యే వైవీఆర్ గెలుపే లక్ష్యం : వలంటీర్లు

గుంతకల్లు రూరల్/టౌన్: ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే తమ లక్ష్యమని, ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డిని మరోసారి భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని మండలంలోని కసాపురం గ్రామానికి చెందిన వలెంటీర్లు అన్నారు. కసాపురం గ్రామానికి చెందిన 21 మంది వలంటీర్లు శుక్రవారం తమ రాజీనామా పత్రాలను గ్రామ సెక్రటరీకి అందజేశారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వైవీఆర్ ను కలిసి తమ మద్దతు తెలిపారు. బడుగు బలహీన వర్గల కోసం అహర్నిశలు కృషి చేసిన ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి, గుంతకల్లు నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడిన ఎమ్మెల్యే వైవీఆర్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. అలాగే గుంతకల్లు పట్టణంలోని ఒకటో వార్డుకు చెందిన 20 మంది వలంటీర్ల రాజీనామా చేశారు.

పామిడి: మండలంలోని కండ్లపల్లి గ్రామ సచివాలవానికి చెందిన నలుగురు వలంటీర్లు శుక్రవారం రాజీనామా చేశారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీనివాసరావుకు వలంటీర్లు ఎస్.వెంకటేశ్వర్‌రెడ్డి, జీ లక్ష్మిరెడ్డి, వీ నవీన్‌కుమార్, వీ జ్యోతి రాజీనామా పత్రాలు సమర్పించారు. ఎన్నికల్లో గుంతకల్లు ఎమ్మెల్యేగా వై వెంకట్రామిరెడ్డిని, సీఎం జగన్‌ను అఖండ మెజార్టీతో గెలుపించుకోవడమే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. చంద్రబాబుకు బుద్ధి చెబుతామన్నారు.